మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 15 మార్చి 2024 | పేజీలు 8

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఉపసంహరణ గడువు

- 10 మంది అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ
- ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచిన 3 అభ్యర్థులు

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ స్థానికసంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికలో నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో ముగిసింది. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్‌కు 10 మంది అభ్యర్థులు పోటీ నుంచి నామినేషన్ ఉపసంహరణ చేస్తూ పారం 6లో పత్రాలు దాఖలు చేశారు. దీంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా స్పష్టత వచ్చింది. మొత్తం 16 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా నామినేషన్ల పరిశీలనలో అర్.జీవన్ రెడ్డి, శ్రీకాంత్ పిల్లెల, లక్ష్మిరెడ్డి నాగరకుంట అభ్యర్థుల నామినేషన్‌లు తిరస్కరణకు గురయ్యాయి. నామినేషన్ పరిశీలన తర్వాత 13 మంది నామినేషన్‌లు అమోదించారు. గురువారం 10 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. నామినేషన్లు ఉపసం హరణ చేసుకున్న అభ్యర్థులు మున్నూరు రవి (స్వతంత్ర), గడీల కుమార్ గౌడ్ (స్వతంత్ర), ఎస్ కృష్ణ (స్వతంత్ర), గావినోళ్ల బలరాం రెడ్డి (స్వతంత్ర), విజయ్ మంగి (స్వతంత్ర), పి సుమలత (స్వతంత్ర), ఎం. శంకర్ నాయక్ (స్వతంత్ర), మహమ్మద్ రహీమ్ ఖాన్ (స్వతంత్ర), దేవీ రవీందర్ (స్వతంత్ర),

మిగతా 2లో

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంటు బిజెపి అభ్యర్థి డీకే అరుణ



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** గురువారం జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి మహిళా ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. డీకే అరుణ మాట్లాడుతూ, తనపై నమ్మకం తో మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఇచ్చిన కేంద్రంలోని బీజేపీ అధిష్టానానికి, ప్రధాని మోదీ, హెూమ్ మంత్రి అమితాషా, పార్టీ అధ్యక్షులు నడ్డా గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీ తో ఓటమి పాలు అయ్యాను. ఈసారి తప్పకుండా గెలుస్తానన్న నమ్మకం ఉందన్నారు. ఆనాడు బీఆర్ ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికి ప్రజల్లో నాకు ఆదరణ ఉందని అన్నారు. గత ఎన్నికల్లో బిఆరెస్ 7 అసెంబ్లీ స్థానాల్లో అధికారం లో ఉన్నప్పటికీ ఆనాడు 3 లక్షలకు పైగా మెజారిటీ తో రెండో స్థానం లో నిలిచానన్నారు. దేశంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు మరిసారి ప్రధాని మోదీ మీనియా మొదలైం దన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే 12 స్థానాలు, పాలమూరు అభివృద్ధి జరగాలంటే నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ సీట్లు గెలవాల్సిందని అన్నారు. మహబూబ్ నగర్ సీటును గెలిపిద్దాం ప్రధాని మోదీకి కానుకగా ఇద్దాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మిగతా 2లో

## ఇరిగేషన్ సీఈ కార్యాలయం..
# ఉన్నట్లా..లేనట్లా..?

- అధికారులు హైదరాబాద్‌లో... కార్యాలయం వనపర్తిలో ..!
- విధులకు హాజరు కాని సీఈ, ఇతర సిబ్బంది ?
- కార్యాలయంలో అటెండర్లు, సూపరింటెండెంట్లు మాత్రమే హాజరు
- అధికారులను కలవాలంటే హైదరాబాద్ వెళ్లాల్సిందే?
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న చోటా, మోటా కాంట్రాక్టర్లు




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగంగా నాణ్యతగా చేపట్టేందుకు గత ప్రభుత్వం 2001లో వనపర్తి , గద్వాల జిల్లాలకు కలిపి వనపర్తి జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ (సీఈ) కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. అంత వరకు బాగానే ఉన్నప్పటికీ ఈ కార్యాలయంలో పని చేసే అధికారులకు నిర్లక్ష్యం జాడ్యం పట్టుకున్నట్లుంది. ఆఫీస్‌కు పోతే ఏంటీ, పోకపోతే ఏంటీ అన్నట్లుగా విధులకు మాత్రం హాజరు కావడం లేదని విమర్శలు చిన్న చిన్న కాంట్రాక్టర్ల నుండి వినిపిస్తున్నాయి. సీఈ మొదలుకుని డిప్యూటీ సీఈ, డీఈ, జేఈ ల వరకు ఎవరు కూడా కార్యాలయంలో విధులు హాజరు కావడం లేదు. ఇక కార్యాలయంలో అటెండర్లు, టైపిస్టులు, సూపరింటెండెంట్లు మాత్రమే కార్యాలయానికి వచ్చిన వారికి రెండు మాటలు సర్ది చెప్పి పంపిస్తున్నారు. జిల్లాలో నీటి పారుదల శాఖలో చిన్న చిన్న పనులు చేసినా చోటా, మోటా కాంట్రాక్టర్లు, అధికారులను కలవాలన్నా బిల్లులు చెయించుకోవాలన్నా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి

మిగతా 2లో





## కల్వకుర్తిలో రెచ్చిపోతున్న రియల్ మాఫియా



- అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి విక్రయిస్తున్న వైనం
- కొనుగోలు చేసి మోసపోతున్న ప్రజలు
- నకిలీ లేఅవుట్లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఎక్కడ కానరాని 10% భూమి
- సీఎం ఎలకలోనే ఇంత తతంగం
- నిద్రమత్తులో మున్సిపల్ అధికారులు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న కల్వకుర్తి ప్రాంతంలో భూములకు భారీ డిమాండ్ ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది. ఇదే ఆసరాగా తీసుకున్న కొందరు వ్యక్తులు గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అనుమతులు పొందకుండా వెంచర్లను ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు విక్రయించారని పట్టణ ప్రజలు వాపోయారు, కల్వకుర్తి పట్టణంలోని కుర్మి మిద్ద రోడ్ లో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనుకలో ఉన్న సర్వే నెంబర్ 746/ఈ/1 లో పట్టణానికి చెందిన ఓ బీఆర్ఎస్ నేత, నాలుగు ఎకరాల పొలంలో అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి అందిన కాడికి దండుకున్నరని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి, ఈ విషయం వెనకాల

మిగతా 2లో

## గురుకులలలో ర్యాగింగ్

- పదవతరగతి విద్యార్థులను చితకబాదిన ఇంటర్మీడియట్ విద్యార్థులు
- జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ బాలుర గురుకులంలో ఘటన
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం
- సందర్శించిన ఆర్‌సిఓ ఫ్లోరేన్స్ రాణి




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఒకే విద్యాలయంలో ఉంటూ సోదర భావంతో మెలగాల్సిన సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య వైరం పెరిగి ర్యాగింగ్ గా మారింది. ఈ విష సంస్కృతి బాల్య దశలో ఉన్న విద్యార్థుల మధ్య చిచ్చు పెట్టింది. జూనియర్లను వేధించాలన్న సీనియర్ల పైశాచిక ఆనందం విద్యార్థుల జీవితాల వినాశనానికి పునాదులు వేస్తోంది. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులపై





2లో

## ఉన్నట్లా..లేనట్లా..?

(మొదటిపేజీ తరువాయి)

ఉందని అక్కడికి వెళ్లిన అధికారులు కలుస్తారో లేదోనన్న ఆందోళనతో పనులు చేసిన కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలు, లక్షల కొద్ది రూపాయల జీతాలు తీసుకుంటున్న అధికారులు కార్యాలయానికి రాకపోవడంపై ప్రజల నుండి కూడా పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్నాయి. కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు కొందరు కాంట్రాక్టర్లు తమ గోడును మీడియా ముందు వెళ్లబోసుకున్నారు. వారంలో రెండు పర్యాయాలు హైదరాబాద్‌లో సీ ఈ స్థాయి అధికారికి రివ్యూ, సమావేశాలు ఉంటాయి. మిగతా రోజుల్లో కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంటుంది. కానీ పెద్ద సారే విధులు హాజరు కాకపోవడంతో తాము ఎందుకు కార్యాలయానికి రావాలి అనుకున్నారేమో కానీ కిందిస్థాయి సిబ్బంది కూడా కార్యాలయానికి రావడం లేదని విమర్శలు ఉన్నాయి.

## ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోటీలో ముగ్గురు అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

కొండ సుధాకర్ రెడ్డి(స్వతంత్ర), స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికకు పోటీలో తలపడనున్న అభ్యర్థులు. జాతీయ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు 1. కాంగ్రెస్(ఐ ఎన్.సీ) నుంచి జీవన్ రెడ్డి మన్నె, 2. బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి 3. సుదర్శన్ గౌడ్ ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

(మొదటిపేజీ తరువాయి)

పాలమూరు జిల్లా అభివృద్ధిలో తన కృషి ఎంతుందో ప్రజలందరికి తెలుసు. వారే నన్ను గెలిపిస్తారన్న నమ్మకం ఉందన్నారు. ఈ ప్రాంత బిడ్డగా నన్ను నమ్మి గెలిపించండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ కు ఇప్పుడు అభ్యర్థులే దొరకని పరిస్థితి ఉందన్నారు. గతంలో ఇక్కడి నుంచి గెలిచినోళ్లు గెలిచినా ఇక్కడ లేరు.. ఓడినా ఇక్కడ లేరు... కానీ నేను లోకల్ గెలిచినా ఓడినా నేను పాలమూరు ప్రజలతోనే ఉన్నా.. ప్రజల్లోనే ఉన్నా అన్నారు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్ల పై బీజేపీ పోరాటం చేసిన కాంగ్రెస్ సైసిన బి ఆర్ ఎస్ బి జె పి ఒక్కటే అన్న తప్పుడు ప్రచారం తో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది.కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందన్నారు.కాంగ్రెస్ మహిళలకు 2500 హామీ ఇవ్వలేదు, రైతు బంధు ఇవ్వలేదు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, రుణ మాఫీ చేయలేదు అన్నారు. 500 గ్యాస్ సిలిండర్ అంటున్న.. అదీ అమలుకాలేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి కాబట్టే కాంగ్రెస్ హామీల అమలు పేరుతో యాడ్స్, మీడియాలో ప్రమోషన్ చేసుకుంటోందన్నారు. దేశంలో కాంగ్రెస్ వచ్చేది లేదు.. దీనావస్థలో ఉందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే 17 సీట్లు గెలిస్తే హామీలు అమలు చేస్తాం, అప్పులున్నాయి కాబట్టి అమలు చేయలేకపోతున్నామని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తోందన్నారు. పత్రిక సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి ,పడకుల బాలరాజు ,జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్ రెడ్డి ,పి సత్యం, క్రిస్టియ నాయక్, పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి, మహబూబ్నగర్ అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి మిథున్ రెడ్డి, అచ్చు గట్ల అంజయ్య, జయశ్రీ ,పద్మ వేణి, లక్ష్మీదేవి, లక్ష్మి, సాహితి రెడ్డి ,కిరణ్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, పోతుల రాజేందర్ రెడ్డి ,గోవింద్ నాయక్ ,నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి




**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :**- ఎంవి ఎస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల లో గురువారం కళాశాల వార్షిక క్రీడా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సత్య భాస్కర్ రెడ్డి వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాగేంద్ర స్వామి ,సి పి డి సి మెంబర్ బాలరాజు మాజీ ఫిజికల్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి ,మాజీ కెమిస్ట్రీ శాఖ విభాగ్యపతి హాజరయ్యారు .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పద్మావతి మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు గత వారం రోజుల నుండి వివిధ ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. ముఖ్య అతిథులందరూ మాట్లాడుతూ, నిత్యజీవితంలో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ప్రాధాన్యతము ఉంటుందని తెలిపారు. ఫిజికల్ ఫిట్నెస్ అనేది శరీరానికే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా దోదపడుతుందని తెలిపారు. ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థిని, విద్యార్థులకు వివిధ కేటగిరీలో ప్రథమ, ద్వితీయ బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ మరియు ముఖ్య అతిథుల ద్వారా బహుమతులను అందజేశారు .కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సత్య భాస్కర్ రెడ్డి , వివిధ శాఖ అధిపతులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో రెచ్చిపోతున్న రియల్ మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

ఓ ప్రజా ప్రతినిధి, కొందరి అధికారులు హస్తం ఉందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు, వీరి అండదండలతో సదరు వ్యక్తి రెచ్చిపోయి అక్రమాలకు పాల్పడ్డారని పట్టణ ప్రజలకు గుసగుసలాడుతున్నారు, గతంలో ఆ వెంచర్ అక్రమమని తెలిసి అప్పటి మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో హద్దు రాళ్లను తొలగించిన విషయం తెలిసిందే, అప్పటి అధికార పార్టీ అండదండలతో సదరు వ్యక్తి తొలగించిన రాళ్లను మళ్లీ పాతి అమాయక ప్రజలకు విక్రయించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, అధికారులు, అప్పటి అధికార పార్టీ ఓ నేత అక్రమార్కులకు అండగా నిలవడంతోనే అక్రమ వెంచర్లకు తెరలేపారని పట్టణ ప్రజలు చెప్పకనే చెబుతున్నారు, గతంలో సదరు వ్యక్తి ఒక్కో ప్లాట్ ను ఒక్కరికి లేదా ముగ్గురు కి విక్రయించారని, అవి పట్టబయలు కావడంతో కొనుగోలుదారులను ముప్పతిప్పలు పెట్టిన విషయం తెలిసిందే, అదేవిధంగా అఖిల బేగం ఏర్పాటుచేసిన 54/యు వెంచర్ లో సదరు వ్యక్తి కేశవ నగర్ వెంచర్ ఏర్పాటు చేశారని దానికి ఆనుకుని ఉన్న 14వందల గజాల జిపి ల్యాండ్ ను ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, 736/2%ఎ%, 736/4 గల సర్వే నెంబర్లలో ఆరు ఎకరాల పొలం ఉన్నది, దీనిని పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి విక్రయించారు, అప్పట్లో మున్సిపల్ అధికారులు అక్రమమని తెలిసి రాళ్లను తొలగించిన విషయం తెలిసిందే, మళ్లీ రాళ్లను పాతి కొందరు వ్యక్తులు విక్రయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, నకిలీ లేబౌట్ సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు, ఎక్కడ చూసినా 10 శాతం భూమి కనిపించడం లేదని ఆరోపణలు బలంగానే ఉన్నాయి, ముఖ్యమంత్రి ఇలా కలలోనే ఇంత తతంగం జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం నిద్ర మత్తులోనే ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి, ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అక్రమ వెంచర్లపై కొందరు కౌన్సిలర్లు ప్రెస్ మీట్ పెట్టి సదరు వ్యక్తి బాగోతం బట్ట బయలు చేసిన విషయం తెలిసిందే, లక్షలు వేచించి ప్లాట్లను కొనుగోలు చేసిన కొనుగోలుదారులకు ఇబ్బందులు లేకపోలేదు, ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ప్రజల కు న్యాయం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### అక్రమ వెంచర్ ఉందని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు..



పట్టణంలోని కుర్మి మిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనకాల ఉన్న సర్వేనెంబర్ 746/ఈ/1 లో అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు గత రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ వెంచర్ పై మున్సిపల్ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**- సుభాన్ ఫిర్యాదుదారుడు, కల్వకుర్తి**

### విచారణ చేస్తాం..



746/ఈ/1, 736/2%ఎ,736/4, 54/ఉ% సర్వే నెంబర్ల గల వెంచర్ల అక్రమమని తమ దృష్టికి వచ్చాయని వాటిపై విచారణ చేస్తాం, దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశాం, అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం, అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు.

**- మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్**

## గురుకులలో ర్యాగింగ్

(మొదటిపేజీ తరువాయి)

ర్యాగింగ్ కు పాల్పడిన సంఘటన జడ్చర్లలో కలకలం రేపింది. ఇంటర్మీడియట్ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులను రక్త గాయాలు అయ్యేలా చితకబాదిన ఘటన జడ్చర్ల మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తాండవద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల( బాలానగర్)లో గురువారం వెలుగు చూసింది. ఇన్నాళ్ళు కళాశాల స్థాయిలో మాత్రమే కనిపించే ర్యాగింగ్ ఇప్పుడు స్కూళ్లకు కూడా పాకినట్లు ఈ సంఘటనతో అర్థమవుతుంది. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులను కళాశాలలో చదువుతున్న సీనియర్ విద్యార్థులు రాత్రివేళ మద్యం సేవించి..? జూనియర్ విద్యార్థులకు రక్త గాయాలు అయ్యేలా చితకబాదారు. సీనియర్లకు జూనియర్లు ఎదురు తిరుగుతున్నారని.. అడిగిన దానికి సరిగా సమాధానం ఇవ్వడం లేదని.. తాము సీనియర్లము తమకే ఎదురు మాట్లాడతారా అంటూ 10వ తరగతి చదువుతున్న 13 మంది విద్యార్థులను ఇంటర్ మీడియట్ విద్యార్థులు తీవ్రంగా కొట్టారు. రాగింగ్ చేస్తూ రెచ్చిపోయారు. దీంతో కొంతమంది విద్యార్థులకు రక్త గాయాలు కాగా మరికొందరికి కండ్లు, చేతులు, కాళ్లకు, వాపులు వచ్చాయి ఈ విషయాన్ని గురువారం బాధిత విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులానికి వచ్చి ఉపాధ్యాయులను నిలదీశారు. ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు స్థానిక పోలీసుల సమాచారం అందించడంతో స్థానిక పోలీసులు పాఠశాల వద్దకు చేరుకొని దాడికి పాల్పడిన ఇంటర్మీడియట్ విద్యార్థులను మందలించి కౌన్సిలింగ్ ఇచ్చారు. దాడి చేసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఆఖరి పరీక్ష ఉండడంతో సున్నితంగా మందలించి పరీక్షలకు పంపించారు.

● ఇదిలా ఉండగా దాడి విషయం తెలుసుకున్న బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని ప్రిన్సిపాల్ ఇతర ఉపాధ్యాయ సిబ్బందిని నిలదీశారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లే తమ పిల్లలు నేడు ఆకారణంగా గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రిన్సిపాల్ స్పందిస్తూ పాఠశాలలోని విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, బంధువులే మద్యాన్ని ఇస్తున్నారని, మద్యం సేవించిన విద్యార్థులు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సిబ్బందిపై దాడికి పాల్పడుతున్నారని, గతంలో కూడా ఇదే మాదిరిగా దాడికి పాల్పడితే కొందరిని టిసి ఇచ్చి పంపించామని మరికొందరి విద్యార్థుల తల్లిదండ్రులు బతిమాలితే పాఠశాలలో కొనసాగించామని తమ నిర్లక్ష్యం ఏమీ లేదని చెప్పుకురావడం గమనార్హం. విద్యార్థులు మద్యం సేవిస్తుంటే ప్రిన్సిపాల్, సిబ్బంది ఏం చేస్తున్నారని అలా మద్యం ఇచ్చే వారిపై సేవించే వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. పాఠశాలను సందర్శించిన ఆర్ సి ఓ ఫ్లోరెన్స్ రాణి పాఠశాలలో ర్యాగింగ్ ఘటన విషయం తెలుసుకున్న గురుకుల పాఠశాలల జిల్లా అధికారిని ఆర్ సి ఓ ఫ్లోరెన్స్ రాణి పాఠశాల కు చేరుకొని జరిగిన ఘటనపై బాధిత విద్యార్థులను విచారించారు. ఈ దాడిలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని, ఈ దాడికి పాల్పడిన విద్యార్థులు గతంలో కూడా దాడులకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని, వారిపై అప్పట్లోనే చర్యలకు ఉపక్రమించినప్పటికీ వారి భవిష్యత్తు దృష్ట్యా హెచ్చరించి పాఠశాలల్లో కొనసాగించామని, అయినా వారిలో మార్పు రాలేదని, మళ్లీ అలాంటి ఘటనలకే పాల్పడ్డారని ఆమె అన్నారు. పాఠశాలలో విద్యార్థులు మద్యం సేవించారా లేదా అనేదానిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని ఒకవేళ మద్యం సేవిస్తే వారికి ఎలా సప్లై అయింది.. ఎవరిచ్చారు అనే అంశాలను విచారించి బాధ్యులపై చర్యలు చేపడతామని అన్నారు. దాడికి పాల్పడిన విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు నేటితో పూర్తయ్యి విద్యా సంవత్సరం ముగిసిందని, వారికి వెంటనే టీసీలు ఇచ్చి పంపిస్తామని తెలిపారు. కాగా పాఠశాలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందిపై కఠినంగా వ్యవహరించాలని, పాఠశాలలో రాగింగ్ భూతాన్ని సమూలంగా నివారించేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావతమైతే సంబంధిత జిల్లా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మార్పీఎస్ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు మాదిగ తెలిపారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలి

### - డోర్ టు డోర్ యాక్టివిటీలో కల్వకుర్తి అసెంబ్లీ ముందుండాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంఛార్జిలు మెరుగు రమేష్ రెడ్డి, భాస్కర్ గౌడ్ లు పిలుపునిచ్చారు. గురువారం కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలో తాలూకా, మండలాల, పట్టణాల అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ డోర్ టు డోర్ యాక్టివిటీలో పార్లమెంట్ లోనే కల్వకుర్తి అసెంబ్లీ ముందుండాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ ముందుకు సాగాలని, దానికోసం నాయకులందరూ నిరంతరం శ్రమించాలన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ప్రజలకు నెరవేర్చిన హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలిపారు. కేంద్రంలో మోదీ సర్కారు 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ యాప్ యొక్క పనితీరును అందరికీ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రకాంత్ రెడ్డి, తక్కళ్లపల్లి శేఖర్, యువజన కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు బీస బాలరాజు, దళపతి గౌడ్, కదారి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జావిద్, దున్న సురేష్ ,బడ్డీ సైదులు, రుత్విక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు దినదిన ప్రవర్తమానం అవుతున్నాయని క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు లయన్ కల్మిచర్ల రమేష్ అన్నారు. గురువారం కల్వకుర్తి ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లయన్ జూలూరు రమేష్ బాబు, రాజేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్లో 400 మంది ప్రయాణికులు పేదలకు అన్నదానం చేశారు, రమేష్ బాబు ఆర్థిక సహకారంతో పేదలకు భోజన వసతి కల్పించారు, లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అప్పాయిపల్లి శ్రీనివాస్, తర్నికల్ శ్రీనివాస్, దారమోని గణేష్, రవి గౌడ్, జూలూరు ప్రకాష్, రవికుమార్, రాఘవేందర్, తదితరులు ఉన్నారు.

## సివి రామన్ అవార్డుకు ఎంపికైన శ్రీ సాయి స్కూల్ విద్యార్థి



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** సుచిరిండియా ఫౌండేషన్ హైద్రాబాద్ వారు నిర్వహించిన సర్ సివిరామన్ ఒలింపియాడ్‌లో నారాయణపేట శ్రీ సాయిస్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి గాయత్రి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రథమ స్థానం కైవసం చేసుకొని సివి రామన్ అవార్డుకు ఎంపిక అయ్యినందుకు పాఠశాల అధ్యక్షులు శేషమ్మ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ అవార్డు వచ్చే నెల 4న హైద్రాబాద్‌లో అందచేస్తారు. అని తెలిపారు విద్యార్థులకు చక్కని విద్యాతో పాటు అన్ని రకాల పోటీలో పరీక్షల్లో విద్యార్థులను పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలప్ప,వైస్ ప్రిన్సిపాల్ అమీనా, ఏఓహెచ్.నర్సింహ పాల్గొన్నారు.

## విజయసంకల్ప సభను విజయవంతం చేద్దాం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 16న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తలపెట్టిన విజయ సంకల్ప సభ ను విజయవంతం చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ గౌడ్ తెలిపారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి మండలంలోని అన్ని గ్రామాల భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, బూతు కమిటీల ఇన్చార్జులు, శక్తి కేంద్రాల ఇన్చార్జుల తో సమావేశం ఏర్పాటు చేశారు, రానున్న నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు, విజయ సంకల్ప సభకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతారన్నారు, ప్రతి గ్రామం, ప్రతి బూతు నుండి 50 నుండి 100 మంది వరకు ప్రజలను తరలించాలన్నారు, ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎంపిటిసి నర్సిరెడ్డి, సీనియర్ నాయకుడు రాంచంద్రారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నారెడ్ల శేఖర్ రెడ్డి, శ్రీశైలం, అశోక్ రెడ్డి, మల్లేష్, శ్రీను, గంగాధర్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాపన్ గ్రామంలో స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించడం అందరినీ ఆకట్టుకున్నది ఇందులో ఉత్తమ బోధన చేసిన ఉపాధ్యాయులకు మొదటి రెండవ బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్‌గా సాయిబాబా, %ణజూ%గా మౌనిక, ఎంఇఓగా కవిత, ప్రధానోపాధ్యా యులుగా పట్వారీ పౌర్ణమి ఉపాధ్యాయులుగా శివ, అరవింద్, అనుష, అనిల్, శిరీష, శ్రీలత, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పద్మావతి ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గీతా, సౌజన్య పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

## - ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలి - ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల, మేజర్‌న్యూస్:** గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు సత్వరమే చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఉపాధి హామీ పథకలో కూలీల సంఖ్య పెంచాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. గురువారం లింగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీలోపారిశుధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల ఆదాయ వనరులను పెరుగుదల పట్ల శ్రద్ధ వహిస్తూ ఇంటి బిల్లులను వంద శాతం వసూలు చేయాలన్నారు. వలసల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పనుల లక్ష్యం నెరవేరే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధిహామీ పనులు కల్పించాలని అన్నారు. పనులకు హాజరైన కూలీల వివరాలను యాప్ లొ నమోదు చేయాలని అన్నారు. నర్సరీలో మొక్కలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కర్ణా నాయక్, ఏపీఓ ఇమామ్ అలీ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

## - ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కొండమోని సత్యం



**లింగాల, మేజర్‌న్యూస్:** పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కొండమోని సత్యం ముదిరాజ్ అన్నారు. గురువారం లింగాలలో ముదిరాజ్ మహసభలోని వివిధ శ్రేణులు గురువారం లింగాలలో సమావేశమయ్యారు. ముదిరాజ్‌ల ప్రగతికి బాటలు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ఆకాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని అన్నారు. అన్ని రంగాలలో వెనకబాటు తనానికి గురైన ముదిరాజ్ సమాజానికి ఎంతో లబ్ధి చేకూర్చే విధంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు. కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న ముదిరాజ్‌ల అభివృద్ధికి, అభ్యున్నతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ముదిరాజ్ లు రుణపడి ఉంటారని అన్నారు. నల్లమల ప్రాంతానికి చెందిన సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చౌదమూని లక్ష్మయ్య, కొత్తగుంటపల్లి సైదులు, శివ, అప్పాయిపల్లి యాట శాంతయ్య, ప్రవీణ్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### - పద్మశాలిల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చెయ్యాలి - పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** పద్మశాలిల అభివృధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ అన్నారు ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవని పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం చేనేత వృత్తి వెలువల ఉన్నారు. వారి సంక్షేమం అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వాలను అభ్యర్థించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తున్నాము పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహకరించిన క్యాబినేట్ మంత్రులకు, స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ కి పద్మశాలియుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుడి పై దాడి చేసిన కొట్టే కృష్ణయ్య పై చర్యలు తీసుకోవాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రా కొండ గ్రామంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ బాలరాజు పై %ఒ% అకారణంగా దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన కొట్టే కృష్ణయ్య పై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ డిమాండ్ చేశారు. గురువారం తెలకపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కొట్టే కృష్ణ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులపై అనేక గ్రామాల్లో అకారణంగా దాడులు చేస్తున్నారని ఈ దాడులను గ్రామపంచాయతీ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులు మల్టీ మల్టీపర్పస్ విధానంతో పనిచేస్తున్నారని వారికి ఎలాంటి అధికారులు లేకున్నా గ్రామ ప్రజలు అర్థం చేసుకోకుండా వారిని దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఇప్పటికైనా పోలీసులు విచారణ జరిపి కొట్టే కృష్ణయ్య పై కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయం ముందు బాధితికి న్యాయం జరగాలని ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల లక్ష్మణ్ మండల అధ్యక్షులు ఎండి సైదులు కార్యదర్శి లింగస్వామి మండల నాయకులు సతీష్ వెంకటేష్ రాములు జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలూరు రమేష్ బాబు దంపతులకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్, నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు రాజేశ్వరి దంపతుల వార్షికోత్సవ సందర్భంగా లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు, అనంతరం పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కాల్మి చర్ల రమేష్, కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్యవైశ్య మహాసభ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు శివ జగదీశ్వర్,తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేయాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదీన నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు తెలిపారు గురువారం మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అధ్యక్షతన బిజెపి కార్యకర్తల ముఖ్యసమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలోని అన్ని బూతుల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని సమావేశాన్ని తీసుకురావడానికి కార్యకర్త కృషి చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మండల అధ్యక్షులు వెంకటేష్ ఓబీసీ మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు వామన్ గాడు కృష్ణ శక్తి కేంద్ర ఇన్చార్జిలు కేశవులు పర్వతాలు భూత అధ్యక్షులు ఆదిత్య లింగం నారాయణ శివ పరశురాం తదితరులున్నారు.

## యూత్ కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులుగా శేఖర్



**వెల్దండ మేజర్‌న్యూస్ :** యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన దూళ్ళ శేఖర్‌ను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను గురువారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ లు శేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా దూళ్ల శేఖర్ మాట్లాడుతూ గత 10.సంవత్సరాలుగా యువజన కాంగ్రెస్ సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్న నా నిబద్ధతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా తనను నియమించడం సంతోషంగా ఉందని శేఖర్ ఆయన అన్నారు.నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అదేవిధంగా తన నియామకానికి సహకరించిన సిడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డితో పాటు నియమించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, జిల్లా అధ్యక్షులు కొడిదెలరాము,నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ లకు ధూళ్ళ శేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు డిఈఓగా భాను ఎంఈఓగా సమీర్ హెచ్ఎంగా జ్యోతి మరి కొంతమంది విద్యార్థులుఉపాధ్యాయులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయులు పరంధామయ్య లక్ష్మీ కళ్యాణి వసంత విమల మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వెళా



**కృష్ణ మేజర్ న్యూస్:** మండలంలోని మురహరి దోడ్డి, కున్సీ ప్రాథమిక పాఠశాల, తంగిడిగి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మురహరి దోడ్డి లో కలెక్టర్ గా మల్లిఖార్జున్, అడిషనల్ కలెక్టర్ గా నవీన్ కుమార్, డీఈవో గా మహేష్, ఎంఈఓ గా శివశంకర్ జిహెచ్ఎంగా అక్షయ్ కుమార్,హెచ్ఎంగా భారత్ కుమార్, అనంతరం 16 మంది ఉపాధ్యాయులగా మారి విద్యను బోధించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు ఈరన్న,గుడేబల్లూర్ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి,గుర్జాల ఉపాధ్యాయులు నాగరాజు, సంతోష్, ఉపాధ్యాయ బృందం పుష్పలత,సులోచన,మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

# చైల్డ్ ఫోర్నోగ్రఫీ చూసేవారు నిఘా నీడలో ఉన్నారని మర్చిపోవద్దు

**- తల్లిదండ్రులు వారి పిల్లల కోసం సమయం కేటాయించాలి**

**- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ థామస్**




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** చైల్డ్ పోర్నోగ్రఫీలో ప్రైవేట్ వీక్షణలాంటిది ఏమీ లేదనీ, చైల్డ్ పోర్నోగ్రఫీ చూసే వారు 24/7 నిఘా నీడలో ఉన్నారనే విషయం మర్చిపోవద్దని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ థామస్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్డీఎస్ కార్యాలయంలో గురువారం చైల్డ్ పోర్నోగ్రఫీ పలు అంశాలపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ థామస్ మాట్లాడుతూ.. పిల్లల అశ్లీల చిత్రాలను చూడటం నేరం, వీక్షించే వారిని నేరం నుండీ ఎలాంటి చట్టం రక్షించదనీ, ఎవరైనా అలాంటి వీడియోలను చూసిన లేదా వాటిని ప్రైవేట్గా డౌన్లోడ్ చేసిన, వారు కేంద్ర అంతర్జాతీయంగా జిల్లా పోలీసుల పర్యవేక్షణలో ఉన్నారనీ హెచ్చరించారు. చైల్డ్ పోర్నోగ్రఫీ పర్యవేక్షించే ఏజెన్సీలు చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్లోడ్ చేయడం చూడటం నేరం కాదంటూ మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించాలనీ తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరించిందని తెలిపారు. పిల్లల అశ్లీల చిత్రాలను ప్రైవేట్గా డౌన్లోడ్ చేసి చూసే లక్షలాది మందికి ఈ కేసుపై సుప్రీంకోర్టు వైఖరి గట్టి హెచ్చరిక లాంటిదని పేర్కొన్నారు. చైల్డ్ పోర్నోగ్రఫీపై మద్రాస్ హైకోర్టు నిర్ణయాన్ని 'దారుణం'గా పేర్కొంటూ, మద్రాస్ హైకోర్టు ఇటీవల ఉత్తర్వులను సవాలు చేసిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమి, ఎన్జీవోల కూటమి తమిళనాడు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందనీ, ఒకరి ఇంటి గోప్యతలో పిల్లల అశ్లీల చిత్రాల నేరాన్ని జిల్లా, రాష్ట్రం, ఢిల్లీ అలాగే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని పోలీసులు ప్రపంచవ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నారనీ తెలిపారు. చైల్డ్ పోర్నోగ్రఫీ వీక్షణపై పోక్సో చట్టం కింద తీవ్రమైన నేరంగా పరిగణించి చట్ట పరమైన శిక్ష పడే అవకాశముందని తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం దేశంలో చైల్డ్ పోర్నోగ్రఫీ కేసుల్లో 2018లో 44 కేసుల నుండి 2022 నాటికి 1171 కేసులకు పెరిగిందనీ ఇది ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల కోసం సమయం కేటాయిస్తూ వారిని ఎప్పటికప్పుడు మంచి చెడూ విషయాలు తెలియజేస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా వారి పర్యవేక్షణలో తమవంతు భాధ్యత ఎంతో అవసరమని సూచించారు. ఈ సమావేశంలో కేవీస్సీఎఫ్ కౌన్సిలర్ కల్పన, ఐఎల్పి ఎస్ఎఫ్ శ్రీలక్ష్మి, ఆర్డీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీల సంఖ్య పెంచాలి - ఉదయం ఏడు గంటల నుంచి ఒంటిగంట వరకు ఉపాధి పనులు





**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని మండల అభివృద్ధి అధికారి లక్ష్మణరావు అన్నారు మండల పరిధిలోని తాడూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడం వలన జాతీయ ఉపాధి హామీ పనులు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించాలని అదేవిధంగా కూలీల సంఖ్య పెంచాలని కూలీలకు కావాల్సిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా నర్సరీలలో కాలనీ బెడ్స్ ఉంచకూడదని పంచాయతీ కార్యదర్శికి వారు సూచించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏపీవో సుదర్శన్ గౌడ్ ఈసీ కురుమారెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నుల పంపిణి



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొద్ది రోజుల్లో పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విధ్యార్థులను ఉత్తేజ పరుస్తూ వారికి తోచిన సహాయంచేయాలనే ఉద్దేశంతో పదవ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు వాసవి క్లబ్ అధ్యక్షులు పాలుట్ల బాల్ రాజ్ శెట్టి ఆధ్వర్యంలో ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బోరిశెట్టి భాస్కర్ రిటైర్డ్ జిహెచ్ఎం మాట్లాడుతూ ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు పరీక్ష విధానం పట్ల ఓఎంఆర్ షీట్ లో ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు తెలియజేసి, పరీక్షల సమయంలో సమయానికి సెంటర్ల వద్దకు చేరుకొని విద్యార్థులు ఒకే కంపెనీ పెన్నులు వాడడం వలన వ్రాత ఒకే రకంగా ఉండడం, వేరు వేరు వాడడం వలన వ్రాత చేంజ్ అయ్యి మార్కులు గాని, కొన్ని ఇబ్బందులు కలుగుతాయని వారు తెలియజేశారు,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జిహెచ్ఎం %ఞ% నోడల్ అధికారి అనిల్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మా పాఠశాలను గుర్తించి పదవ తరగతి చదువుకునే వంద మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేసినందుకు వాసవి క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పాలుట్ల బాలరాజ్,వాసవి క్లబ్ సెక్రటరీ కల్వాల్ కిషోర్ శెట్టి, ట్రెజరర్ శ్రీనివాస్ శెట్టి, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పాలుట్ల సుష్మ, సెక్రెటరీ కల్వాల ప్రసన్న, ట్రెజరర్ జ్యోతి, మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కల్వ శ్రీనివాస్, మనసాని కిరణ్, ఎమ్ఐ సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, రంగనాథ్,హరికృష్ణ,నోడల్ అధికారి అనిల్ గౌడ్, అరుణ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టిఆర్‌టి 2017 ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

**- పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి సింగ్**



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** 2017 ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు 317సబ్ కమిటీ ద్వారా న్యాయం చేయండి అని పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్పీఎస్సీ 2017 నోటిఫికేషన్ ద్వారా అర్హత సాధించి, మార్చి 2021లో వారి స్థానిక జిల్లాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులు ప్రదర్శించిన జాబితలోని పాఠశాలలకు కేటాయించబడిన ఉపాధ్యాయులు,అప్పటి ప్రభుత్వం జీవో 317 ద్వారా బదిలీలు(వర్క్ అడ్జస్ట్మెంట్)పేరుతో చేపట్టి ఉద్యోగులను గందరగోళానికి గురి చేశారు. 2017 టీచర్లు జీవో 317 ప్రకారం స్థానిక జిల్లాలను కోరినప్పటికిని, వారిని అక్కడికి అలోకేట్ చేయకపోవడం తిరిగి అదే స్థానంలో ఉంచడం జరిగింది. ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోతున్నామని వినతులు,నిరసనలు, ధర్నాలు చేపట్టడం మొదలుపెట్టారు. సమస్య జటిలమవుతుందని గ్రహించిన నాటి ప్రభుత్వం పరస్పర బదిలీలకు,కొంత స్పౌస్ బదిలీలకు అంగీకరించి విడతల వారి బదిలీలు చేసినప్పటికీ,ఇంకా ఇప్పటికీ వందల సంఖ్యలో సమస్యలు అలాగే ఉన్నాయి. మరోవైపు టిఆర్టి 2017 ద్వారా నియామకమైన వాళ్ల పరిస్థితి అగమ్యగోచరమైంది. ఉద్యోగం పొందిన నాడు వారికి వారి స్థానిక జిల్లాల్లోనే ఖాళీలు ఉన్నప్పటికీ వారిని సుదూర ప్రాంతాలకు కేటాయించడం జరిగింది.కొత్త జిల్లాల ఏర్పాటుతో వారు తిరిగి వాళ్ల వాళ్ల జిల్లాలకు వెళ్లే అవకాశం శాశ్వతంగా మూతపడటం జరిగింది. 317 వినతులతో పాటే వీరు కూడా జిల్లా విద్యాశాఖ అధికారులకు కలెక్టర్లకు విన్నవించుకున్నప్పటిని వీరిని అటు 317 కింద గాని ఇటు స్థానికతను కోల్పోతున్న బాధితులుగా గాని గుర్తించకపోవడం విచారకరం.నూతన ప్రభుత్వం 317 బాధితులకు న్యాయం చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఒక కమిటీని వేసి వినతులను స్వీకరించడం హర్షించదగిన విషయం.అయితే ఇదే కమిటీ ద్వారా టిఆర్టి 2017 టీచర్లకు కూడా ప్రత్యేక సమస్యగా పరిగణించి వారికి కూడా దయతో ఒక పరిష్కారం చూపాలని సవినయంగా మనవి చేస్తున్నాను అని అన్నారు.

## జోగులాంబ సన్నిధిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ అభ్యర్థి దంపతులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి దంపతులు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్సీ అభ్యర్థి దంపతులకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభ గురించి సమీక్ష సమావేశం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో గురువారము రోజు బీజేపీ నేతలు ఈ నెల 16 వ తేదీన ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ లో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభ గురించి పార్టీ కార్యకర్తలతో విస్తృత సమావేశం నిర్వహించినరు, రాబోయే పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ ఎంపీ నియోజకవర్గ అభ్యర్థి పోతుగంటి భరత్ విజయమే లక్ష్యంగా ప్రచార నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న సభకు ప్రజల సమీకరణ విషయమై మాట్లాడుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చిత్తారి ప్రభాకర్, అధ్యక్షుడు అజయ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మణివర్ధన్, సీనియర్ నేత మేకల కృష్ణయ్య,ఇతర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యలో ఆగిపోయిన డ్రైనేజీ నిర్మాణం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో 4వ వార్డులోని దర్గా వీధిలో సర్పంచుల పాలన ఉన్నప్పుడు డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. కేవలం పైపులు మాత్రమే వేసి అసంపూర్తిగా మధ్యలో వదిలేయడంతో ఆ వార్డులోని ప్రజలకు రాకపోకలకు తీవ్ర సౌకర్యం కలుగుతుంది. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి మరియు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చూస్తాం చేస్తాం అనడమే తప్ప పని పూర్తి చేయకుండా నాన్చుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ఆ డ్రైనేజీ పనిని పూర్తిచేసిప్రజలకుఎలాంటిఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### - కాంప్లెక్స్ హెచ్ఎం మల్లికార్జున్



**తెలకపల్లి మేజర్న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య అందించబడుతుందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జున్, హెచ్ఎం ఎం కుమారులు అన్నారు. గురువారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు అధికారులుగా విధులు నిర్వహించి తమ తోటి విద్యార్థులకు బోధన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంకుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ హెచ్ఎం మల్లికార్జున్ ఆలేరు హెచ్ఎంలు సత్యనారాయణ బాలయ్యలు పాల్గొని పాఠ్యాంశాలను చక్కగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. విద్యార్థి డీఈఓ శిరీష ఎంఈఓ బిందుశ్రీ హెచ్ఎం గా రక్షిత తో పాటు 19 మంది విద్యార్థి ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సునీల్ కుమార్, శ్రీనివాసులు, ప్రభాకర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి స్క్రీన్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



**గద్వాల మేజర్న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎల్ఈడి ప్రదర్శన ద్వారా జోగులాంబ గద్వాల జిల్లా ప్రతి గ్రామాలలో, పట్టణంలోని ప్రతివీధులలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రచారం నిమిత్తంలో భాగంగా గద్వాల పట్టణంలోని వైఎస్ఆర్ చౌక్ దగ్గర ఎల్ఈడి స్క్రీన్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి. జిల్లాఅధ్యక్షులు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తొమ్మిదిన్నర ఏళ్లలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో ప్రసారంచేశారని అన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ,రైతులకు ఎరువుల సబ్సిడీ, రైతు పంటల బీమా పథకం, ఉజ్వల గ్యాస్ పథకం, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత దేశం లోని 135 పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారని అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఎల్ఈడి ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలు వీక్షించి ప్రతి ఒక్కరికి వివరించాలని గ్రామాలో అందరూ చూసే విధంగా చూడాలని అన్నారు.

## తెలంగాణలో నేటి నుండి ఒంటిపూట బడులు

### - ఆదేశాలు జారీ చేసిన విద్యాశాఖ

**అయిజ మేజర్న్యూస్:** రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు ఉన్న విషయం ఏంటంటే ఈనెల 15వ తారీకు నుంచి అనగా నేటి నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు ఒక్క పూట తరగతులు నిర్వహించాలని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు 30 నిమిషాల వరకు తరగతులు నిర్వహించాలని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆరుబయట చెట్ల కింద తరగతుల నిర్వహించోద్దని ఆదేశించారు. ఎవరైనా విద్యార్థులు డిహైడ్రేషన్కు గురి అయ్యే ప్రమాదం ఉంది కనుక ఓఆర్ఎస్ లు అందుకు సంబంధించిన మెడిసిన్లు పాఠశాలలో అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు.

## భాజపా నూతన మండల అధ్యక్షుల నియామకం

**మహబూబ్నగర్ అర్బన్ మేజర్న్యూస్ :** భారతీయ జనతా పార్టీ దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం నూతన అధ్యక్షుడిగా ఈర్ల చిన్న బుచ్చన్న ,దేవరకద్ర మండల అధ్యక్షుడిగా కే కృష్ణంరాజు, కౌకుంట్ల నూతన మండలఅధ్యక్షుడిగా సంఘాల రవీందర్ రెడ్డి, నియమించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి వారికి నియామక పత్రాలు అందజేశారు .పార్టీకి నిబద్ధతగా ఉంటూ వారికి ఇచ్చిన ఈ బాధ్యతలను పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సూచించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా చందు అనే విద్యార్థి ఎంఈఓ గా చంటి అనే విద్యార్థి డీఈవోగా దీవెన రాజు అనే విద్యార్థి కలెక్టర్గా ప్రణతి అనే విద్యార్థిని తమ విధులు నిర్వహించి ఈ స్వయం పరిపాలన దినోత్సవం చాలా ఘనంగా జరుపుకున్నాం అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులైన రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది. అనంతరం రాజేష్ కన్నా మాట్లాడుతూ విద్యార్థులు భావితరాలకు పునాదులుగా ఉండాలి అంటే కచ్చితంగా వారి పాఠశాల జీవితంలో ఇలాంటి అన్ని కార్యక్రమాలను అనుభూతి పొందుతే కచ్చితంగా రేపటి తర్వాత వారి జీవితంలో ఉపయోగపడేందుకు లీడర్షిప్ క్వాలిటీస్ మెరుగుపరుచుకునేందుకు చాలా ఉపయోగపడతాయని ఈ విద్యార్థులు పాఠశాలలోనే కాక నిజజీవితంలో కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. పాఠశాల సిబ్బంది స్వాతి ఉపాధ్యాయురాలు, భీచెంద్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉన్నారు.

## సీఎం రేవంత్రెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన కొత్తకోట ఆర్యవైశ్యులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, కార్పోరేషన్ ఏర్పాటుతో పేద ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని కొత్తకోట ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ కు ఆర్యవైశ్య సంఘం నాయకులు గుంత సురేష్, నరసింహ్మయ్య, వి.శ్రీధర్, బచ్చు రమణ, కె.నరేష్, బాలీశ్వర్, విశ్వనాథం వెంకటరమణ, కిరణ్, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత క్రిస్టియన్లపై దాడులు హేహమైన చర్య

### - ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**మహబూబ్నగర్ మేజర్న్యూస్ :** దళిత క్రైస్తవ దండోరా ఆధ్వర్యంలో డాక్టర్ బి .ఆర్ అంబెద్కర్ కళా భవన్ లో జరిగిన దళిత క్రైస్తవ గర్జన కు ముఖ్య అతిథి గా వచ్చేసిన దళిత క్రిస్టియన్ దండోరా జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ మాతోన్మాదులు చర్చి లపై క్రిస్టియన్ లపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని వీటిని కండిన్చాల్సిన అవసరం ప్రతీ యొక్క ప్రజాస్వామిక వాదులపై ఉందని, ఇటువంటి దాడులు జరగ కుండ కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందని ఆయన తెలియజేశారు, దళిత క్రిస్టియన్ లంత ఏకమై పోరాటం చెయ్యాల్సిన తరుణం అని తెలంగాణ దళిత క్రిస్టియన్ దండోరా కన్వీనర్ కాశీ సతీష్ తెలియజేశారు, ఈ కార్యక్రమ నిర్వాహకులు దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ మామిడి సామేల్ మాట్లాడుతూ మనువాదుల దాడులను తిప్పి కొట్టాలని రాజ్యాంగ విలువలు కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కన్వీనర్ కాశి సతీష్ కుమార్,ఎం. ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు బోయపల్లి నర్సిములు, టీ. ఎం ఆర్.పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిరిసినోళ్ళ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలి



**చిన్నచింతకుంట మేజర్న్యూస్ :** మండల కేంద్రము లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2023-24 విద్యా సంవత్సర పదవ తరగతి ఇంగ్లీష్. తెలుగు మీడియం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం కళ్యాణి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు హాల్టికెట్లనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ ముక్తార్. జ్ఞానేశ్వర్ సింగ్. శ్రీకాంత్. కృష్ణ. నర్సిములు ఆదిత్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్న్యూస్:** బీసీస్టడీసర్కిల్ మహబూబ్నగర్ జిల్లా ఆధ్వర్యంలో డీఎస్సీ ఎస్జీటీ, ఎస్ఏ పరీక్షకు ఉచిత శిక్షణ 75 రోజులపాటు అందిస్తామని బీసీ స్టడీ సర్కిల్ మహబూబ్నగర్ డైరెక్టర్ ఎ. స్వప్న గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన బీసీ నిరుద్యోగ అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు .అర్హులైన బీసీ అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ వెబ్సైట్ ఆన్లైన్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ కు ఈనెల 14 నుండి ఏప్రిల్ 5 వరకు, ఎస్జీటీ అభ్యర్థులు ఈనెల 14 నుండి 22 మార్చి వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .దరఖాస్తులు చేసుకునే అభ్యర్థుల యొక్క కుటుంబ వార్షిక ఆదాయము మించరాదు. అభ్యర్థుల ఎంపిక విధానం ఎస్జిటికు సంబంధించి ఇంటర్మీడియట్ టెట్లో సాధించిన మార్కుల ఆధారంగా ,స్కూల్ అసిస్టెంట్ కు సంబంధించి గ్రాడ్యుయేషన్ బిఎడ్ మరియు టెట్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. డీఎస్సీ కోచింగ్ కు ఎంపిక అయిన అభ్యర్థులకు రూపాయలు 1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందిస్తామని స్వప్న తెలిపారు. ఇతర వివరాలకు 08542293790 కు సంప్రదించవచ్చని తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ మహబూబ్నగర్ మెట్టుగడ్డ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర గురువారం నాడు మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే ప్రతిపేద మహిళకు ఐదులక్షల రూపాయలు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం 11వ తేదీన ప్రవేశపెట్టిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు కాల్చడం జరిగింది. వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకీ వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు ఎండి బాల పేరు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య నాయకులు నరేందర్ శాంతయ్య రమేష్ కృష్ణయ్య పార్థసారథి యాదగిరి శంకర్ తెలుగు బాలయ్య శివాలు పర్వతాలు శ్రీరాములు రాజు వెంకటయ్య కిషోర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నేతల చిత్రపటాలకు పాలాభిషేకం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మహిళా సంఘాలకు పూర్వ వైభవం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి 2500/- పథకంతో మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు, మహిళామనులు కలిసి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రంగపూర్ జెడ్పీటీసీ, డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. అతను మాట్లాడుతూ మహిళా సాధికారతనే ముఖ్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ప్రియతమ నేతలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. శ్రీరంగాపూర్ జడ్పిటిసి వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, శ్రీ రంగపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరంగాపురం గోవిందు మండల రైతు కమిటీ అధ్యక్షులు రాములు కంబాలాపూర్ ఎంపిటిసి ఎల్ల స్వామి మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ఉపాధ్యక్షులు విష్ణు రామచందర్ వెంకటాపూర్ అధ్యక్షులు వెంకటస్వామి నాగాసానిపల్లి అధ్యక్షులు శివన్న కంబాలాపూర్ అధ్యక్షులు స్వామి సీనియర్ నాయకులు వెంకటేష్ సాగర్ శేర్పల్లి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ యాదవ్, మద్దిలేటి, నాగసానిపల్లె రాజేందర్ నాయుడు తాటిపాముల ఆడేం వెంకటయ్య సీనియర్ నాయకులు బొక్కలయ్య గంగన్న కురుమూర్తి రమేష్ గౌడ్ బాలరాజు చింతలయ్య మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని దాసర్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షులు దాసు యాదవ్ చిన్నప్ప యాదవ్, చిన్నయ్య యాదవ్ రాములు యాదవ్ మరియు బిఆర్ఎస్ పార్టీ కీ చెందిన 70 మంది యాదవ సోదరులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన జిఎంఆర్. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆంజిల్ రెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** క్రిమిసంహారక మందు తాగి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం మండల పరిధిలోని మసి గుండ్లపల్లి గ్రామానికి చెందిన పబ్బతి రమేష్ 18 గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేవాడు ఆ బాధను భరించలేక మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఇంటికి చేరుకొని చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వారు తెలిపారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై మార్చి 16వ తేదీన నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న విజయ సంకల్ప సభ కు వనపర్తి మండలంలోని బూతు కమిటీ, మండల, జిల్లా స్థాయి నాయకులు బిజెపి సానుభూతిపరులు వివిధ వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా హాజరై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కడుకుంట్ల గ్రామానికి చెందిన గోపులాపురం వెంకటేష్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. వెంకటేష్ యాదవ్ కు జిల్లా అధ్యక్షులు డి నారాయణ సీనియర్ నాయకుడు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డిలు బిజెపి కండువా వేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్, నాయకులు బాలరాజు, పోతు శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్, సుదర్శన్, రాజేష్, రాజేందర్, మల్లేష్, బాలరాజు, రాము, అంజి, బీసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జనన (పుట్టుక)లోపాల పై నెల రోజుల అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మార్చి 3వ తేది నుండి కేంద్ర బాలల విభాగం ద్వారా "రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం " క్రింద జాతీయ జనన లోపాల పైదేశ వ్యాప్తంగా మార్చి నెలలో నెల పాటు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్ తెలిపారు. గురువారం డిస్ట్రిక్ట్ ఎర్లీఇంటర్వెన్షన్ సెంటర్ నిర్వహించిన జాతీయ జనన (పుట్టుక) లోపాల అవగాహన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కారక్రమాలు నిర్వహించి పుట్టుక లోపాల గురించి అవగాహన కల్గించ నున్నట్లు, పుట్టుకతో వచ్చిన లోపాలను గుర్తించి తగిన శస్త్ర చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్రీయ బాలస్వాస్థ్య ప్రోగ్రాం అధికారి డా.శంకర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో డాక్టర్‌లు, ఏఎన్‌మ్‌లు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఏవైనా పుట్టుకలోపాలు ఉన్న పిల్లలను గుర్తిస్తే డీఈఐసీకి రిఫరల్ చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా ఊప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రీధర్ రెడ్డి, పీడియాట్రిక్ విభాగాధిపతి డా సరేష్, గైనకాలజి విభాగాధిపతి, డా.రాధ, పీడియా ట్రిషన్, డా. విద్య, మేనేజర్ దేవిదాస్, పిడియాట్రిషన్ డా. విజయ్. లేబర్ రూమ్ స్టాఫ్ నర్స్‌లు, గైనకాలజి స్టాఫ్ నర్స్‌లు, ఎన్‌ర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ పట్టణములో దొంగలించబడిన బొలెరో వాహనంను నిర్మల్ జిల్లాలో పట్టుకున్న గద్వాల్ పట్టణ పోలీసులు

**గద్వాల మేజర్‌న్యూస్:** ఈ నేల 12 వ తేదిన గద్వాల్ పట్టణము లోని సబ్ స్టేషన్ దగ్గర బొలెరో వాహనం ను దొంగలు తీసుకెళ్లగా గద్వాల్ పట్టణ పోలీసులు సీసీ కెమేరాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగించి నిర్మల్ జిల్లా లో నీ సోన్ టోల్ ప్లాజా దగ్గర ప్రత్యేక నిఘా ఉంచి పట్టుకున్నారు. గద్వాల్ పట్టణము నది అగ్రహారం రోడ్డు లో ఉన్న టీ ఎస్ఎస్ పీడీసీఎల్ కార్యాలయం లోనీ ట్రాన్స్ఫార్మర్ మరియు ఎస్ పీఎం షెడ్ ఉప కార్యాలయం లో అసిస్టంట్ ఇంజినీర్ గా విధులు నిర్వహించే డి.నాగరాజు తేది 11.03.2024 నాడు రోజు మాదిరిగా ఉదయము 11:00 గంటలకు విధులకు వెళ్లి విధులు ముగించుకొని సాయంత్రము 06:00 గంటలకు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు కేంద్రము ముందు వాహనం నిలిపి కార్యాలయం ను మూసుకొని తాళం వేసి వెళ్లి తేది:12.03.2024 నాడు ఉదయము వచ్చి చూడగా గది తెరచి గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారు జామున మహేంద్ర బొలెరో క్యాంపెర్, రిజిస్టర్ నం టీ ఎస్ 32 టీ 1666 గల బోలిరో వాహనం కీస్ తిసుకొని వాహనం తిసుకెళ్ళారని , దానితో పాటు విద్యుత్ శాఖ కు చెందిన 50 వేళ రూపాయల విలువ గల టూల్ బాక్స్, టెస్టింగ్ కిట్స్, సిలికజెల్ ను తీసుకెళ్లారని అదే రోజు పిర్యాదు ఇవ్వగా గద్వాల్ పట్టణ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ రితిరాజ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు డి . ఎస్పీ సత్యనారాయణ సూచనలతో గద్వాల్ పట్టణ ఎస్సై శ్రీనివాస్ విచారణ ప్రారంభించి ముందుగా గద్వాల్ పట్టణము లోని సీసీ కెమెరాల ను పరిశీలించగా నిందితుడు బొలెరో వాహనం ను రాయచూర్ రూట్ లో తీసుకెళ్లినట్లు గా గుర్తించారు. ఆనంతరం జడ్చర్ల, షాద్ నగర్ మీదుగా హైదరాబాద్ దాటి నాగపూర్ రూట్ లో వెళుతున్నట్లు సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగించి ఫాలో అవ్వడం జరిగింది. చివరగా నిర్మల్ జిల్లా ఇందల్ వాయి టోల్ ప్లాజా దాటినట్లు గుర్తించి సోన్ పోలీసులను అలర్ట్ చేయగా సోన్ టోల్ ప్లాజా దగ్గర పోలీసులను గమనించిన నిందితుడు వాహనం ను రివర్స్ చేసి వేగంగా కొంచం ముందుకు వెళ్లి అక్కడ ఉన్న ఒక పెట్రోల్ పంపు దగ్గర వాహనం ను నిలిపి పారిపోయాడు. ఆనంతరం గద్వాల్ గద్వాల్ పోలీస్ లు అక్కడకు చేరుకొని బొలెరో వాహనం ను మరియు 50 వేళ రూపాయల విలువ గల టూల్ బాక్స్, టెస్టింగ్ కిట్స్, స్వాధీనం చేసుకొని గద్వాల్ కు తీసుకురావడం జరిగింది. అతి త్వరలో నిందితుడిని కూడ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కేసును చెదించడం లో సీసీ కెమెరా సిబ్బందితో ప్రత్యేక చొరవ చూపారు.

## బీసీలకు ఎంపీలుగా పోటీ చేసే అర్హత లేదా -బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే సీట్లను కేటాయించి బీసీల ఆగ్రాహ నికి గురయ్యారని ఈ ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఉమ్మడి జిల్లా బీసీ సమాజ్ కన్వీనర్ ఎం .శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు.. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ, మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో 65 శాతం ఉన్న బీసీలను మాత్రం పట్టించుకోకుండా, వాళ్ళ అభిప్రాయం పరిగణలోకి తీసుకోకుండా మూడు ప్రధాన రాజకీయ పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి పార్లమెంట్ అభ్యర్థులుగా సీట్లను ప్రకటించడానికి బీసీ సమాజం మొత్తం ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మి కాంత్ సారంగి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు డీకే నాయి, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి. శేఖర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.సత్యం, ఆకుల శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి - హాజరైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి చదివి, అన్ని రంగాలలో రాణించాలని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని, మఖ్తల్ పేరును విశ్వవ్యాప్తం చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిసూచించారు. మఖ్తల్ మండల పరిధిలోని రుద్రసముద్రం ప్రభుత్వ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవంకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులను అభినందించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని, అందులో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. తన సోదరి రమా రాజేశ్వరి ఇదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వహిస్తొందని తెలిపారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ యం సుహాసిని, సిబ్బంది, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కరదీపికలు విద్యార్థుల అభ్యాసన ,సామర్థ్యాలు పెంపొందిస్తాయి



**కృష్ణ మేజర్ న్యూస్ :** శిక్షణ ఫౌండేషన్ వారి ఎఫ్ఎల్ఎన్ చేత అందచేసిన కరదీపికలు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు తోడ్పడుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శేఖర్, ఉపాధ్యాయులు నల్లే శివరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఖాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ వారి లెవెల్ 1,2 కరదీపికల వినియోగం, వాటి ఉపయోగాన్ని ఆ సంస్థ మెంటర్ ఆమాని విద్యార్థులకు ఫిడ్ బ్యాక్ ద్వారా తెలిపారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విద్యార్థులు, సంస్కృతికి,చదువు,చక్కని రాత గల విద్యార్థులకు గ్రీన్,పీంక్, సిల్వర్ స్టార్ లను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామంలో మార్గదర్శి పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యను బోధించారు. కలెక్టర్‌గా భానుశ్రీ, డిప్యూటీ కలెక్టర్‌గా మాధురి, ప్రిన్సిపాల్‌గా వరుణ్, పాఠశాల కరస్పాండెంట్ రాకేష్, మేనేజ్మెంట్ అధ్యక్షులు లక్ష్మణ్, డిఈవోగా లింగప్ప, డిప్యూటీ డిఈఓగా నవీన్, ఎంఈఓగా త్రివేణి, ఇద్దరు పిఈటిలు వీరితో పాటు 46 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మేనేజ్మెంట్ బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ డి నరసింహులు, మేనేజ్మెంట్ అధ్యక్షులు జి ప్రహ్లాద రెడ్డి, ప్రిన్సిపాల్ భీమారెడ్డి, మాగనూర్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పి. లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం చైతన్య, శ్రీలత ,రేణుక ,అంబు, లక్ష్మణ్, హనుమంతు, దినేష్, సానియా, జ్యోతి, బేగం తదితరులు పాల్గొన్నారు.

## 16న మోడీ సభ విజయవంతం చేయాలి

### - బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం



**లింగాల:** ఈనెల 16న ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా వెలమ ఫంక్షన్ హాల్ సమీపంలోని మైదానంలో నిర్వహించే ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరంఅన్నారు. గురువారం లింగాలలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలిపేలక్ష్యంగానాగర్‌కర్నూల్‌లో విజయసంకల్ప సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బిజెపితోనే దేశంలో సమర్థవంతమైన పాలన సాధ్యమని దేశ ప్రజలు మోడీ పాలనను మరోసారి కోరుకుంటున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే విజయ సంకల్ప సభను విజయవంతం చేసి బిజెపి సత్తాను చాటాలని అన్నారు.

## పోలైట్‌మాడల్ పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పోలైట్ మాడల్ పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ గౌడ్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కథలయ్యా యాదవ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులు పరీక్షా సమయంలో సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాముడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గద్వాల మండలం పరిధిలోని ఈడుగోని పల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాములు విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే మాజీ సర్పంచులు గోపాల్, వాసు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైపాడులో పశువుల టీకాలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** పశువుల యజమానులు ఏ మాత్రం నిర్లక్ష్యం గా వ్యవహరించిన తీవ్ర నష్టం కలుగుతుందని పశు వైద్య అధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. ప్రతీ పశువుకు గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండ చేసుకోవాలని అన్నారు. గురు వారం పైపాడు లో రెండో రోజు చివరి రోజు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశామని పశు వైద్య అధికారి తెలిపారు. 61 మంది రైతులకు చెందిన 391 పశువుల కు టీకాలు వేసినట్లు ఆమె తెలిపారు. గాలి కుంటూ వ్యాధి నుంచి రక్షించుకునేందుకు ముందుస్తుగా గాలి నివారణ టీకాలు వేయించికొని జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. వరప్రసాద్, లతీఫ్, రవికిరణ్, గోపాలమిత్ర లక్ష్మన్న పాల్గొన్నారు.

## అయిజలో ఆధార్ సెంటర్ ప్రారంభం

**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ మండల ప్రజలకు ఎవరికైనా ఆధార్ లో మార్పులు అవసరం ఉంటే అన్నిరకాల మార్పులు ఇక్కడ చేస్తాము అని అయిజలో నూతనంగా ప్రారభించబడ్డ శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం హనుమన్న వారు అన్నారు. వివరాల్లోకి వెళితే ఐజ మండల కేంద్రానికి చెందిన ప్రజలు ఒకప్పుడు ఆధార్ ఎన్రోల్మెంట్ చేసుకోవాలి లేదా తప్పు ఒప్పులు సరి చేసుకోవాలి అంటే గద్వాల్ లేదా గద్వాల్ , మానవపాడు, శాంతినగర్, కర్నూల్ వెళ్ళవలసి వచ్చేది అయిజలో ఆధార్ సెంటర్ ప్రారంభించడానికి ప్రజలు అధికారుల ప్రయత్నల తరువాత నేడు హనుమన్న ఆధార్ సెంటర్ ప్రారంభం జరగడం అనేది ఒకింత ఆనందించదగ్గ విషయం అని అయిజ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఆధార్ సెంటర్ ప్రారంభం అనంతరం సెంటర్ యాజమాన్యం హనుమన్న మాట్లాడుతూ ప్రజలకు సాధ్యమైనంత సేవలు చేయడానికి మేము నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇక్కడ ఆధార్ సేవలు అందిస్తామని ఆధార్లో ఎవరికైనా పేర్లు మార్పు, కొత్త ఆధార్ కార్డు, పిల్లలకు కొత్త ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ లింకింగ్, పుట్టిన తేదీ మార్పు, అడ్రస్ మార్పు, ఫోటో మార్పు, భర్త లేదా తండ్రి పేరు మార్పు ఇలా ఆధార్ కి సంబంధించిన ప్రతి ఒక్క మార్పును చేస్తామని అన్నారు ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల మండల పరిధిలోని ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన రాముడు విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పట్టణంలోని ప్రభుత్వ ఏరియ ఆసుపత్రికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వాకిటి సంజీవులు, పెదొడ్డి రామకృష్ణ, జమ్మిచేడు రాము తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆర్యవైశ్యులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం అందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పారు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బలుస శ్రీరాములు, నాగర్ కర్నూలు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్ జిల్లాకోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగులపల్లి శ్రీధర్, వెల్దండ అధ్యక్షుడుఉప్పు ఆంజనేయులు, ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** వృక్షశాస్త్ర విభాగం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలోని వృక్షశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ సుస్థిరత అనే అంశం పైన సర్టిఫికెట్ కోసం నిర్వహించారు. ఈసర్టిఫికెట్ కోర్స్ పూర్తయిన సందర్భంలో, ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.ఎం.విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పర్యావరణం మరియు పర్యావరణ సమస్యలు, కాలుష్యం పైన అవగాహన పెంచుకోవాలని, అలాగే పర్యావరణ స్నేహపూర్వక ఉత్పత్తుల వినియోగం పైన సమాజానికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ కోసం ముగింపు కార్యక్రమంలో భాగంగా వృక్షశాస్త్ర ప్రదర్శనను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎమ్. విజయ్ కుమార్ ముఖ్య అతిథి గా, నెహ్రూ యువ కేంద్ర సమన్వయకర్త కోటా నాయక్, మరియు వృక్షశాస్త్ర విభాగాధిపతి అమీనా ముంతాజ్ జహాన్ భౌతికశాస్త్ర విభాగాధిపతి సురయ్య జబీన్ వృక్షశాస్త్ర అధ్యాపకులు డా.కే. సుధీర్, శ్వేతారాణి, త్రివేణి, ప్రవళిక లు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశానికి హాజరైన సీఐ రామకృష్ణ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ రామకృష్ణ మరియు తహసిల్దార్ ఎల్లయ్య హాజరైనారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ పదవ తరగతిలో 100% మార్కులు సాధించి మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు ఈ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించినందుకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంది పల్లి అశోక్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆర్యవైశ్య సంఘం నాయకుల కృషి వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిందని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి కి, తెలంగాణ ఆర్యవైశ్య సంఘం నాయకులకు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకటేశ్ , మోహన్ ,శ్రీను ,సునితదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కళాశాలలో జాబ్ ఒరియెంటేషన్ నిర్వహణ



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిఎస్‌కేసి ఆధ్వర్యంలో జాబ్ ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను గురువారం మ్యాజిక్ బస్సు వారి సహకారంతో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉద్యోగం పొందడానికి ఉపయోగపడుతుందని వివరించారు. విద్యార్థులుఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శారీరకంగా మరియు మానసికంగా పోటీ పరీక్షలలో కూడా ఉద్యోగాలు పొందడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ మరియు గంగాధర్ సార్ అకాడమిక్ కోఆర్డినేటర్ లావణ్య మరియు టి ఎస్ కే సి కోఆర్డినేటర్ కళమ్మ టి ఎస్ కే సి మెంటల్ స్వరూప మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ట్రైనర్ హబీబ్ పాల్గొన్నారు.

## మాదిగ,మాల, మాదిగ ఉపకులాల కార్పోరేషన్‌లు ఏర్పాటు చేయడం హర్షణీయం

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రములోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన 100రోజుల్లో మాదిగ, మాల, ఉప కులాల కార్పోరేషన్ లు ఏర్పాటు చేయడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య ఆనందం వ్యక్తం చేశారు. మాదిగ మాల ఉప కులాల కార్పోరేషన్ లు ఏర్పాటు ద్వారా ఉప కులాలు ఎంతో అభివృద్ధి చెందుతారు అని అన్నారు. మాదిగ,మాలల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పార్లమెంట్ ఆదివాసీ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా లింగంనాయక్



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ విభాగం పార్లమెంట్ నియోజకవర్గాలకు కోఆర్డినేటర్లను నియమాకం చేసింది. మహబూబ్నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గా జిల్లా ఎస్టీసెల్ చైర్మన్ లింగంనాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ఆదివాసీ విభాగం రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. లింగం నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్లమెంట్ కోఆర్డినేటర్ గా నియమించినందుకు ఏఐసీసీ, టీపీసీసీ ఆదివాసీ విభాగం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను ప్రతి గిరిజన ఇంటికి తీసుకెళుతామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

## డీకే అరుణ ను సన్మానించిన బీజేపీ నాయకులు



**గద్వాల టౌన్ :** భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా %ఆఖ% అరుణ ను అధికారికంగా ప్రకటించిన సందర్భంగా ఈరోజు మహబూబ్ నగర్ లోని అరుణ నివాసంలో శాలువ, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ అధ్యక్షులు బండల వెంకట్రాములు జిల్లా మీడియా ఇంచార్జి తెలుగు కేశవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు గాంజ సాయి కుమార్, జిల్లా %ఖ% సెల్ కో-కన్వీనర్ సంఘాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం దమర్గిద్ద లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. మొదటి రెండవ సంవత్సర పరీక్షలు ముగుస్తుండడంతో ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బందు లేకుండా అధికరులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## విద్యార్థులకు బ్యాగుల వితరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7,8 తరగతుల పేద విద్యార్థులకు కమలాబాయి బాలకృష్ణ నాయక్ జ్ఞాపకార్థం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హనుమాన్ టెంపుల్ కమిటీ అధ్వర్యంలో దాతలు అజయ్ నాయక్, అర్జున్ నాయక్ గురువారం బాగ్యులను బాలబాలికలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం అందిచటం సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టిసారించి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అన్నిదానాల్లో కల్లా విద్యాదానం చాలా గొప్పదని, పేద విద్యార్థుల చదువు కోసం దాతలు అందించే సాయం మరువలేమని నిజాముద్దీన్ అన్నారు. అనంతరం పాఠశాల బృందం దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాముద్దీన్, సి. నాగరాజు, నారాయణ బట్, సచిన్ బట్, శ్రీకాంత్ చారి, ఉపాధ్యాయ బృందం నాగరాజు ,షాహిన్, టి. రేణుక, గోపాల్, రేణుక దేవి, రంగారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా జరిగిన గోమాతా కళ్యాణం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం – శక్తి పీఠం ఆధ్వర్యములో సురభి గోశాల చతుర్థ వార్షికోత్సవమును గురువారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. గోశాల వార్షికోత్సవ సందర్భంగా గోమాతా కళ్యాణమును కన్నులపండువగా జరిపించారు. అంతకుముందు శక్తి పీఠం సురభి గోశాలలో మహాలక్ష్మి హోమము, నవగ్రహ శాంతి, గణపతి హోమము, సురభి హోరీమము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వధూవరులుగా గోవును, వృషభమును అలంకరించిన తీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తదనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో శక్తి పీఠం బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు నడిమింటి మురళీధర్, డాఎం మదన్మోహన్ రెడ్డి, శక్తి పీఠం సభ్యులు దోమ సుధాకర్, నంది రాజశేఖర్, వెంకట్ రెడ్డి, సురేష్, నరసింహ మూర్తి, అవినాష్, వరలక్ష్మీ, శంకరమ్మ, చంద్రకళ, లక్ష్మీ. శేషమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం గురువారం ఉదయం గురుకుల పాఠశాల వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 31 బి 1035 పట్టుకుని బ్లూ కోర్ట్ స్టాప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల కేంద్రానికి చెందిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ ఎత్తపు మల్లేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజు కులస్తులు ఎప్పుడు రుణపడి ఉంటారు

### - కావాలి నరహరి ముదిరాజ్ ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి ప్రస్తుత రాష్ట్రంలో ఉన్న అణగారిన ముదిరాజ్ సోదరుల ఆర్థిక స్థితిగతుల గురించి ఆలోచించి గత పది సంవత్సరాలు పాలించిన బి ఆర్ ఎస్ పాలకులు ముదిరాజ్ ల అభున్నతిని హరించి న్యాయమైన కోర్కెలను తుంగ లో తొక్కి మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ యావత్ ముదిరాజ్ లకు మాయ మాటలు, గారడీ కూతలతో మోసం చేసిన వైనాన్ని గ్రహించి మన ముదిరాజ్ జాతి కోసం, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కల్గిన ముదిరాజ్ సామాజికవర్గానికి న్యాయం చేసే దిశగా మన సామాజిక ,ఆర్థికాభివృద్ధిని కాంక్షించి ముదిరాజ్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటుచేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎముముల.రేవంత్ రెడ్డి మరియు కార్పొరేషన్ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ చూపించి కష్టపడిన ముదిరాజ్ కులస్తుల పక్షపాతి .కుంభం.శివకుమార్ రెడ్డి మరియు నారాయణపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్.చిట్టెం.పర్ణికా రెడ్డి ధన్వాడ మండల ముదిరాజ్ సోదరులందరిచే కృతజ్ఞతాభావంతో వారికి పాలాభిషేకం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సోదరులు ,మరియు ముదిరాజ్ ఆత్మీయ బంధువులు భారీ ఎత్తున పాల్గొని ఆనందం తో స్వీట్లు పంపిణీ చేసుకొని ముదిరాజ్ జాతి అంతయు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి శ్రీ. ఎనుముల.రేవంత్ రెడ్డి కి నియోజకవర్గంలో ముదిరాజ్ లకు పెద్ద పీట వేసిన కుంభం.శివకుమార్ రెడ్డి కి స్థానిక శాసనసభ్యురాలి కి ముదిరాజులందరు సదా రుణపడిఉంటారని, ఇట్టి రుణం తీర్చుకునే క్రమంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ నగర్ నియెజకవర్గ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా.వంశీ చంద్ రెడ్డి ని మా వంతు బాధ్యత గా భారీ మెజారిటీ తో గెలిపించి ముఖ్యమంత్రి కి, కుంభం.శివకుమార్ రెడ్డి కి , డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి కి కానుక గా ఇస్తామని ఈ సందర్భంగా ముదిరాజ్ బంధువులందరూ పాత్రికేయులకు తెలియచేశారు. ఇట్టి కార్యక్రమంలో కె.నరహరి ముదిరాజ్ అధ్యక్షుడు ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ, సింగల్ పోయిండో చైర్మన్ వెంకటరామిరెడ్డి, గాజుల శివకుమార్, మండల పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్ నీరటి నర్సింలు నాయుడు ముదిరాజ్ జిల్లా మత్స్య సహకార సొసైటీ వైస్ ప్రెసిడెంట్, చీరాల సుధాకర్ రెడ్డి, కెంచే నరేందర్,, కెంచే రఘువీర్ , కెంచే జయప్రకాష్ మాణిక్యాల శివరాములు, నీరటి రామచంద్రయ్య, అచ్చిబాబు, టప్ప కృష్ణ, పి నవీన్ కంసన్పల్లి రఘు ఎం రామంజ మాణిక్యాల బాలయ్య నరేందర్ గౌడ్, ఆనంద్ గౌడ్,ఒగ్గు వెంకట రాములు సాకలి లింగప్ప,బాలస్వామి, ద్వారక స్వామి, సంధ నర్సింలు పాపన్న,కురుమయ్య, విష్ణు, పూజారి నర్సింలు, జోగు వెంకటేష్,బి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలకుఅధికారులకు పూర్తి అవగాహనా అవసరం. - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్ :** పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టర్ సమావేశపు మందిరంలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వివిటి, వివిఎస్టి, ఎంసి,సి, టీం లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు శిక్షణకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృతీ చేసుకోవచ్చన్నారు. జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ తో పాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టి పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. వీడియో సర్వే లైన్స్ టీమ్స్ అభ్యర్థులకు సంబంధించిన ర్యాలీలు, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు, బ్యానర్లు, తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ట్రేనర్ తో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ , ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా ఐ డి ఓ సి లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలు కళాశాలల వద్ద మాదకద్రవ్యాలను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. ఇందుకు గాను ప్రతి పాఠశాల కళాశాలల్లో నలుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా యువతను మత్తు పదార్థాలకు దూరం చేయడానికి వైద్య, విద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండటానికి విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగి ఉండే మందులను విక్రయించకుండా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదక దవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన చికిత్సలు చేయించాలన్నారు. క్రాప్ బుకింగ్ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంట పొలాలలో గంజాయి సాగు చేస్తున్నట్లయితే అట్టి సమాచారాన్ని వెంటనే ఎక్సైజ్ పోలీస్ శాఖల అధికారులకు తెలియపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. జిల్లాను గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ రఫీ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటలక్ష్మి, వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, మెడికల్ ఆఫీసర్ డా. హేమలత, కలెక్టర్ కార్యాలయ తహసీల్దార్ నరేష్, సిడిపిఓ కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పోగ్రాం పై అవగాహన సదస్సును



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, ఎంటర్ పెన్యూషిప్ డెవలప్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో "ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ " ఈ భాగంగా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పోగ్రాం పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ ఇండస్ట్రియలిస్ట్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ సెల్ఫ్ ఎంప్లాయిమెంటిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ముఖ్యంగా వ్యవస్థాపన నైపుణ్యాలను పెంచుకుంటూ నూతన ఉత్పత్తి విధానాలను ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుంటు ఉత్పత్తులపైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ లాభాల బాటలో పయనించవచ్చని తెలిపారు. ఆయన తన అనుభవంలో తాను ప్రారంభించిన చిన్న, మధ్యతర "ఇండస్ట్రీలో మొదట నష్టాలను అనుభవించినప్పటికీ నూతన పద్ధతులను అవలంభించి ఉత్పతులను పెంచి లాభాల బాటలో పయనిస్తున్నానని తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా చిన్న, మధ్యతరహ పరిశ్రమలను స్థాపించి ఉపాధి పొందటమే కాకుంటే ఇతరులు కూడా ఉపాధి కల్పించడం ఎంతో గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాఫ్లోర్.డి. శ్రీపతినాయుడు, డా పి. లవీన మంజులత, ఎంటర్ పెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ తిరుపతయ్య, ఈడిసి మెంబర్ వెంకటేశ్వర్లు, రాములు, డా. నర్సింహులు, ఆనంద్, శివారెడ్డి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాలన్నారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన రావుల చంద్రశేఖర్‌రెడ్డి



వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలకు గురువారం మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. అనంతరం హోమంలో పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు . బ్రహ్మోత్సవాల నిర్వాహకులను పూజారులను సన్మానించారు. అంతకుముందు రావులకు ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథచార్యులు ,పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.రావుల వెంట మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్,కౌన్సిలర్ ఉంగ్లమ్ తిరుమల్, నందిమల్ల అశోక్, యాదయ్య, బాలయ్య, అమరేందర్ ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో గురువారం నాడు ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా రామన్న ,కలెక్టర్ గా %ూ% అర్షవర్ధన్, %ణజూ%గా %=% అశోక్,%ూమీ%గా హర్షవర్ధన్ రెడ్డి, %వీజూ%గా జగదీష్, %ూజఎవీ%గా సౌమ్య వ్యవహరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులుగా మారి చాలా చక్కగా పాఠాలు బోధించారని, బోధనలో నిత్యం ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలు బోధిస్తున్నారో అనుభవపూర్వకంగా తెలుసుకున్నారని, క్రమశిక్షణతో పట్టుదలతో కృషి చేస్తే దేనినైనా సాధించవచ్చు అని కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులు వారి స్వయం అనుభవాలను వివరించారు. లక్ష్యం లేని చదువు, గమ్యం లేని ప్రయాణం లాంటిదని, భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామని వారి అభిప్రాయాలు తెలిపారు.అనంతరం వారి విధులను సమర్థవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేసారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్షియా సుల్తానా, నర్సిములు పాల్గొన్నారు.

## ప్రత్యేక కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**వంగూరు మేజర్ న్యూస్ :** ప్రత్యేక కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి కొత్తూరు చంద్రమౌళి గురువారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన బీసీ కులాలకు చెందిన కార్పొరేషన్లలో యాదవ కురుమ కార్పొరేషన్ చేయడాన్ని స్వాగతిస్తూనే గొల్ల కురుమ కులాలను కలిపి కార్పొరేషన్ చేయడాన్ని చంద్రమౌళి వ్యతిరేకించారు. యాదవులు బి సి. డి కురుమలు బిసి. బి కేటగిరీలకు చెందుతారన్నారు. ఉమ్మడి కార్పొరేషన్ వలన కురుమలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 40 లక్షల మంది కురుమలు ఉంటారని అన్నారు. ఉమ్మడి కార్పొరేషన్ ఏర్పాటుతో కురుమల ఆత్మాభిమానం దెబ్బ తినడంతో పాటు ఉనికికే ప్రమాదం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ప్రత్యేకంగా కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**వంగూరు మేజర్ న్యూస్ :** ఈనెల 16న నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి అసెంబ్లీ ప్రభారి కోసిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి కోరారు. గురువారం వంగూరు గేటు వద్ద గల ఫంక్షన్ హాల్ లో మండల బిజెపి అధ్యక్షులు ఖానాపురం భాస్కర్ అధ్యక్షతన బహిరంగ సభ సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట అసెంబ్లీ ప్రభారి జగదీశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనాన్ని తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి ఈశ్వర్ చీమర్ల జగన్మోహన్ రెడ్డి సైదులు కొండల్ రెడ్డి నవీన్ రెడ్డి శివ స్వామి ఆంజనేయులు యాదయ్య కొమ్ము మల్లేష్ శివ గౌడ్ శేఖర్ పృథ్వీరెడ్డి రమణయ్య బాలరాజు విష్ణు నవీన్ వెంకటేష్ పరమే శ్రీశైలం సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని కాచువార్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి గున్నప్ప వయస్సు 40 సంవత్సరాల వ్యక్తి కాచువార్ గ్రామం నుండి వ్యవసాయ పొలాని దున్నడానికి వెళుతున్న సమయంలో ట్రాక్టర్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి మీద పడి మృతి చెందడం జరిగింది. మృతి చెందిన వ్యక్తికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొరకు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని యస్.ఐ,వై. భాగ్యలక్ష్మిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలి




- **నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి**
- **భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి**
- **శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తో కలిసి నోడల్ అధికారులు, సెక్టరియల్ అధికారులు, ఎస్.ఎస్.టి/ఎఫ్.ఎస్.టి బృందాలు, పోలీస్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యతల పై అవగాహనా, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమవళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వస్తుందని, నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పని చేసే సిబ్బంది తెలిసి తెలియక చేసే తప్పులకు సైతం అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులందరికీ సీ విజిల్, ఈ ఎస్ఎంఎస్, ఎన్ కోర్ అప్లికేషన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. బైండోవర్ కేసుల అంశంలో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా, జాగ్రత్తగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎఫ్వో నవీన్, ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్, అందరు నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు,ఫ్లైయింగ్ సర్వేవలెన్స్, విజిలన్స్,వీడియో బృందాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ప్యాడ్స్,పెన్నులు పంపిణీ



**ఉట్కూర్ మేజర్‌న్యూస్:** ఉట్కూర్ మండలం లో జిల్లా పరిషత్ బాలికల,బాలుర ఉన్నత పాఠశాలలో పి,ఆర్,టీ,యూ, ఉట్కూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు త్వరలో రాయబోతున్న పరీక్షలకు గాను ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి %% జనార్ధన్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు యం. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నిలయాలు ఇక్కడ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడగల సామర్థ్యం గలవారు, నేడు ఉన్నత స్థానంలో ఉన్న ఎందరో ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారే ఇలాంటి విద్యార్థులను తయారు చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఏర్పడిందే పి, ఆర్, టీ, యూ,ఉపాధ్యాయ సంఘం, ఒక ఉపాధ్యాయ సంఘంగా కేవలం ఉపాధ్యాయుల యోగ క్షేమాలు, హక్కుల కోసం మాత్రమే పని చేయకుండా ప్రభుత్వ పాఠశాలల కోసం, అక్కడ చదివే విద్యార్థుల కోసం కూడా ప్రతి నిత్యం ఆలోచిస్తున్న ఒకే ఒక సంఘం పి, ఆర్, టీ, యూ,సంఘం అని అందులో భాగంగానే నేడు విద్యార్థులకు ఈ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పుడే కాకుండా ఇక పైన కూడా విద్యార్థులకు మా సంఘం తర్పున సహాయ సహకారాలు కొనసాగుతూ ఉంటాయి అని రాబోవు పరీక్షలో అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై జిల్లాలోనే ఉట్కూర్ మండలాని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సబా సుల్తాన్,గఫార్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్ గోవర్ధన్,ప్రేమ కుమారి, చంద్రకళ, శశిరేఖ, ఫజల్, హఫీజా బేగం, రత్నయ్య, సత్యపాల్, ఆనంద్, జయశ్రీ ,గీత.

## విశారదన్ మహరాజ్ పై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి

**-48 గంటల్లో బహిరంగా క్షమాపణ చెప్పాలి**

**-ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్**




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ధర్మ సమాజ్ పార్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహరాజ్ పై బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని 48 గంటల్లో బహిరంగా క్షమాపణ చెప్పాలనీ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్ డిమాండ్ చేశారు 100 ల కోట్ల రూపాయల డబ్బును మార్కెట్ చేసి, ఆకాశమంత పబ్లిసిటీ చేసుకొని, నీ స్వేరో లను పక్కన పెట్టుకుని ప్రచారం చేసుకున్నా చివరికి నువ్వు సంపాదించిన ఓట్లు గత ఎన్నికల కన్నా లక్షన్నర ఓట్లు తగ్గిపోయినవి. అందుకనే నువ్వు రాజకీయ సన్యాసం తీసుకోవాలి నువ్వు చంద్రబాబు నాయుడు కాళ్ళ దగ్గర పనిచేసే నీ తమ్ముడు ప్రసన్న కుమార్ కు అలంపూర్ టిడిపి టికెట్ ఇప్పించుకున్నవ్ ,కేసిఆర్ పాదాల దగ్గర పనిచేసి నీ బావ మెతుకు ఆనంద్ కి వికారాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఇప్పించుకున్నావు. నీ కుటుంబం కోసం రాజకీయ పార్టీల దగ్గర ఎమ్మెల్యే టికెట్లు అడుక్కున్న నువ్వు రాజకీయ సన్యాసం తీసుకోవాలి తెలంగాణలోని మూడున్నర కోట్ల మంది బహుజనుల ఆత్మగౌరవాన్ని కెసిఆర్ పాదాల కింద తాకట్టు పెట్టి ఒక ఎంపీ టికెట్ అడుక్కుంటున్నందుకు నువ్వు బహుజన యుద్ధం నుండి బయటికి వెళ్లిపోవాలి బీఎస్పీలో దేశంలో ఎక్కడా లేనివిధంగా సిర్పూర్ నియోజకవర్గంలో ఓటుకు వెయ్యి రూపాయలు పంచి మీటింగ్ కు వస్తే 500 రూపాయలు పంచినందుకు నువ్వు రాజకీయాల నుండి తప్పుకోవాలి బీఆర్ఎస్, కాంగ్రెస్ అగ్రకుల అభ్యర్థులు పోటీ చేసిన చోట నీ బీఎస్పీ అభ్యర్థులని నామినేషన్లు విత్ డ్రా చేయించినందుకు నువ్వు బహుజన రాజకీయాలు వదిలి వెళ్లిపోవాలి ఈ నీచపు ఒప్పందం కేసీఆర్ తో చేసుకున్నందుకు నువ్వు రాజకీయ సన్యాసం తీసుకోవాలి పట్టుమని పది నిమిషాలు మాన్యశ్రీ కన్షీరాం గురించి మాట్లాడలేని నువ్వు ఏం బహుజన రాజ్యం తెస్తావ్ ప్రవీణ్ ఇక మా నాయకుడు విశారదన్ మహరాజ్ కఠోర దీక్షతో చేసిన 10,000 కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్ర కనబడకుండా చేయడానికి నువ్వు బహుజన రాజ్యాధికార కుట్ర యాత్ర చేసావు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి మహరాజ్,జిల్లా నాయకులు రవి,భాస్కర్,వీరయ్య,చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ రెడ్డిని గెలిపించి , కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జడ్పిటిసి, ఎంపిటిసి, కౌన్సిలర్లతో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి,గద్వాల ,అలంపూర్ ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు, ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్ అభ్యర్థులు మన పార్టీకి చెందిన వారి ఎక్కువగా ఉన్నారని, మన నియోజకవర్గ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. నవీన్ రెడ్డి గెలుపు స్ఫూర్తితోనే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపిస్తే ప్రతిపక్ష పాత్రలో స్థానిక సంస్థల హక్కుల కోసం అదే విధంగా ప్రజా సమస్యల పట్ల పోరాడుతానన్నారు. జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు గురువారం పోలీసుల వివరాల ప్రకారం మల్లాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి మండలంలోని రేషన్ షాపుల దగ్గర తీసుకున్నటువంటి రేషన్ బియ్యాన్ని ఇండ్లలో నిలువ ఉంచగా వాటిని అక్రమంగా కొనుగోలు చేసి బొలెరో వాహనంలో తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు మల్లాపూర్ గ్రామంలో కాపుగాసి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు అతని వద్ద 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## ఎల్ఓసి అందజేసిన జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేటిదొడ్డి మండలం కుచినేర్ల గ్రామానికి చెందిన గోపాల్ ఆరోగ్య నిమిత్త ఖర్చుకై సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 2.50.000/- రూపాయల ఎల్ఓసిని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్,మాజీ సర్పంచ్ హన్మంతు,గుంత శ్రీను,రామకృష్ణ, చింతలకుంట జనార్ధన్, తిరుమల్ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
### - ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మండల పరిధిలోని దాసర్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలతో పాటు గ్రామ యాదవ సంఘం నాయకులు గురువారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు దాసు యాదవ్, చిన్నప్ప యాదవ్, చిన్నయ్య యాదవ్, రాములు యాదవ్ తో పాటు యాదవ సంఘానికి చెందిన 70 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి. రఘునాథ్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాశిరెడ్డి, ఆంజనేయ రెడ్డి బుర్రం స్వామి.రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్పార్టీ ప్రతికార్యకర్తకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హన్వాడ మండలం వేపూరు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, వేపూర్ గ్రామ అధ్యక్షులు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీకు భరోసా ఇస్తుంది అని, మీకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలను పార్టీ కల్పిస్తుంది అని ఆయన చెప్పారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతికార్యకర్తకృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి , స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపును కేసిఆర్‌కు కానుకగా ఇద్దాం





**గద్వాలప్రతినిధి, మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలో జరగబోయే ఉప ఎన్నికలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ లో బిఆర్ఎస్ పార్టీ తరపున బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బలపర్చిన నవీన్ కుమార్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు దాదాపుగా 900 మంది ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రెండు స్థానాల్లో మాత్రమే గులాబీ జెండా రెపరెపలారింది, మూడు నెలల్లోనే కాంగ్రెస్ పాలనలో ఆరు హామీలు అమలు కాకుండా ప్రజలకు మోసం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కాబట్టి వీరికి తగిన బుద్ధి చెప్పాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధినేత బలపర్చిన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆశీస్సులతో నన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపరచడం జరిగిందన్నారు. రైతు కుటుంబ వచ్చిన నాకు చిన్న స్థాయి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమస్యల గురించి తెలుసు అన్నారు. గతంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించాన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న ప్రజా ప్రతినిధుల సమస్యల పైన చట్టసభలలో మాట్లాడడానికి నా వంతు కృషి చేస్తానాని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కావున ఈ నెల 28న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజాప్రతినిధులు మీ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత ఇచ్చి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, అలంపూర్ నియోజకవర్గం ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం...

- జర్నలిస్టుల సంక్షేమం కోసమే జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఏర్పాటు
- జస్ట్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బసవరాజు - బాలానగర్ మండలం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- అధ్యక్షులుగా లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మల్దే శ్రీశైలం



**బాలానగర్ మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల పాత్ర యేనలేనిదని, జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్. జస్ట్ యూనియన్ నూతనంగా పురుడు పోసుకున్నదని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జస్ట్ కన్వీనర్ బసవరాజ్ పేర్కొన్నారు. గురువారం ఈమెరకు బాలనగర్ మండల కేంద్రంలోని పెదయ్యపల్లి చౌరస్తా వద్ద మండల నూతన కమిటీని బసవరాజ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల నూతన అధ్యక్షులుగా విస్లావత్ లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా పి. శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మల్దే శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా వికె నవీన్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా బసవరాజ్, కోశాధికారిగా శ్రీశైలం యాదవ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కన్వీనర్ బసవరాజు, రాష్ట్ర మెంబర్ కమిటీ వెంకటేష్‌తో కలసి మాట్లాడుతూ ఇదివరకు ఎన్నో సంఘాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసినా ఆచరణలో సామాన్య జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని! ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నూతనంగా ఏర్పడిన జస్ట్ యూనియన్ మాత్రం జర్నలిస్టుల సమస్యల సాధన కోసం వారి సంక్షేమ అభివృద్ధి కోసం నిర్మాణాత్మక పాత్ర పోషించడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం గృహవసతి తో పాటు ఇతర సాధారణ సమస్యలన్నింటిపై ప్రతినిత్యం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. బాలనగర్ మండల నూతన కమిటీకి అధ్యక్షులు గా ఎన్నికైన లక్ష్మణ్ నాయక్ గతంలో పలు యూనియన్ లలో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని బస్వారాజ్ గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను కాలువలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం

**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** పట్టణకేంద్రంలోని జనసేన పార్టీ కార్యాల యంలో గురువారం జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జనసేన నాయకులు ఉత్తేజ్ ,ఆర్కే, శ్రీనివాసులు, హేమవర్ధన్, మద్దిలేటి ,నితిన్ ,మహేష్ ,బన్నీ రమేష్ తదతరులు పాల్గోన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రధాన పరీక్షలు : డీఐఈఓ

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్ సుమన్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు తెలిపారు. జిల్లాలో 12వ రోజు 33 పరీక్ష కేంద్రాలలో జరిగిన రెండవ సంవత్సరం మొత్తం 9322 మంది విద్యార్థులకు గాను 9090 మంది హాజరయ్యారు. 232 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం సం.7718 జనరల్, 1372 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ద్వితీయ సం. కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించబడింది. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. పరీక్షల సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేస్తూ చర్యలు చేపట్టారు. డీఐఈఓ నేతృత్వంలో డీఈసీ బృందం పలు ప్రైవేటు కళాశాల కేంద్రాలను సందర్శించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456